# సాతానును ఎదిరించడానికి యేసు దేవుని వాక్యాన్ని ఉపయగించినట్టుగా నీవు కూడ ఉపయోగించు


## పిల్లలకు దేవుని వాక్యాన్ని అధ్యయనం చేయడం నేర్పించు

పిల్లల వయసు మరియు అవసరతలకు తగిన కార్యక్రమాలను ఎన్నుకోండి.

**ప్రార్థన :** "ప్రియ ప్రభువా, ఈ పిల్లలు నీ వాక్యాన్ని తమ మార్గాలకు వెలుగిచ్చు దీపంగా ఉపయోగించుకోవడానికి మరియు దానికి లోబడడానికి ఈ బైబిల్ అధ్యయనం సహాయపడునట్లుగా చేయి"



**ప్రాచిన కాల నూనె దీపము**



**కిరోసిన్ లాంతరు**

**మత్తయి 4:1-11**లో యేసు శోధించబడిన ఉదంతాన్ని చదివి, దానిని బోధించడానికి సిద్ధపడండి. దేవుని చిత్తాన్ని ఏ విధంగా జరిగించాలో మరియు శత్రువు కలిగించే శోధనలను ఎలా ఎదుర్కోవాలో ఈ కథ మనకు బోధిస్తుంది. యేసు సాతానును ఎదుర్కొన్న విధానాన్ని చదవడం ద్వారాగానీ లేదా చూడకుండా చెప్పడం ద్వారా గానీ వివరించడానికి ఒక పెద్ద పిల్లవానికి శిక్షణ నివ్వండి.

కథ చెప్పిన తర్వాత ఈ **ప్రశ్నలడగండి.** *(ప్రతి ప్రశ్నకు ఎదురుగా జవాబు సూచించబడింది)*

- యేసు ప్రభువు ఎందుకు అంతగా ఆకలిగొన్నాడు? *(2వ వచనం చూడండి)*
- సాతాను యేసును ఏ మూడు విధాలుగా శోధించాడు? *(3, 6 మరియు 9 వచనాలు)*
- సాతాను తెచ్చిన ప్రతిశోధనకు యేసు ఏ విధంగా స్పందించాడు? *(ఆయన వాక్యం ద్వారానే జవాబిచ్చాడు 4, 7 మరియు 10 వచనాలు చూడండి)*
- యేసుకు దేవుని వాక్యం కంఠత వచ్చునా? *(అవును)*
- మన జీవితంలో ఎదురయ్యే శోధనలను మరియు నిర్ణయం తీసుకోవల్సిన సందర్భాలను ఎదుర్కోవడానికి ఏ విధంగా సిద్ధపడాలి? *(మనం యేసు మాదిరిని అనుసరించాలి. ఆయన ప్రార్థించడంలోనూ ఉపవాసముండడంలోనూ సమయాన్ని గడిపాడు. ఆయనకు దేవుని వాక్యం బాగా తెలుసు. తన జీవితమంతా ఆయన దేవుని వాక్యానికిలోబడ్డాడు)*

ఈనాడు కూడా మానవుల్ని శోధించడానికి సాతాను అవే మూడు పద్ధతులను ఉపయోగిస్తున్నాడు.

- సాతాను కల్పిచిన మొదటి శోధన, రాళ్ళను రొట్టెగా మార్చమనడం. మన శారీరక అవసరాలను గూర్చి చింతించమని సాతాను మనలను శోధిస్తాడు. మన శారీరక అవసరాలను గూర్చి చింతించడానికి బదులుగా దేవుని యందు నమ్మకముంచి ఆయనకు లోబడడం చాలా ముఖ్యమని యేసు బోధించాడు.
- రెండవసారి యేసును దేవాలయ శిఖరంపై నుంచి దూకమనీ, అప్పుడు ఆయన అద్భుతమైన శక్తిని అందరు పొగడుతారని అన్నాడు. మనుషుల మెప్పు పొందమని సాతాను మనలను శోధిస్తాడు. ఇతరులు మనలను ఇష్టపడి మనవెంట ఉండడానికి తప్పుపనులైనాసరే చేయమని ప్రోత్సహిస్తాడు. కాని నీ జీవితంలో దేవుడే అతి ప్రాముఖ్యమైన వ్యక్తిగా ఉండాలనీ ఆయనకు అత్యున్నత స్థానమిచ్చి ఆరాధించకుండా మరే విషయమూ నిన్ను దారి మళ్ళించకుండా చూసుకోవాలనీ దేవుని వాక్యం తెలియచేస్తుంది.

- ప్రపంచమంతటిని పరిపాలిస్తూ అధికారం చెలాయించమని సాతాను యొక్క మూడవ శోధన. మన వ్యక్తిగత ఉద్దేశ్యాలను నెరవేర్చుకోవడానికి శక్తిని అధికారాన్ని ఉపయోగించుకోమని సాతాను మనలను శోధిస్తాడు. మనం దేవున్ని సేవించాలే గాని ఆయనగాని ఇతరులుగాని మనలను సేవించాలని కోరుకోకూడదని దేవుని వాక్యం బోధిస్తుంది.

క్రైస్తవులమైన మనం ఇటువంటి శోధనలెదురైనపుడు యేసువలె దేవుని వాక్యం ద్వారానే జవాబివ్వాలి. అటే అపవాది దాడులను ఎదిరించాలంటే యేసువలె మనకు కూడా దేవుని వాక్యం క్షుణ్ణంగా తెలిసి యుండాలి.

యేసు సాతానును ఎదిరించే సంఘటనను నాటికగా ప్రదర్శించండి.

- సంఘ ఆరాధనను నడిపించే ముఖ్య నాయకునితో కలిసి నాటిక ప్రదర్శనకు ఏర్పాట్లు చేయండి.
- ప్రదర్శనకు సిద్ధపడుతున్న చిన్న పిల్లలకు పెద్ద పిల్లలకు సహాయపడేలా చూడండి.
- పెద్ద పిల్లలు లేదా పెద్ద వాళ్ళు యేసు, సాతాను మరియు కథకుని పాత్రలు పోషించాలి. కథకుడు కథను సంక్షిప్తపరచి, పిల్లలు ఎప్పుడు ఏమి మాట్లాడాలో సహాయపడాలి.
- చిన్న పిల్లలు కాగితపు కిరీటాలు ధరించి రాజులుగాను, కాగితపు రెక్కలు ధరించి దూతలుగాను నటించాలి. కాగితపు రెక్కలు లేకపోతే చేతులు రెక్కల లాగా ప్రక్కలకు చాచాలి.

**కథకుడు :** మత్తయి 4:1–11లోని కథను చెప్పి, తర్వాత యేసు ఏమని ప్రార్థిస్తున్నాడో వినండి అనాలి.

**యేసు :** "తండ్రీ నీతో 40 రోజులు మాట్లాడే సమయం దొరికినందుకు ఎంతో సంతోషిస్తున్నాను. నాకెంతో ఆకలిగా ఉంది. కాని నీవు నా కొరకు ఉద్దేశించిన పని కొరకు ఇది తగిన మూల్యమే.

**శోధకుడు :** దేవుని కుమారుడా! నీవు ఆకలితో ఉండవలసిన అవసరం లేదు. ఈ రాళ్ళను రొట్టెలుగా చేసుకొని తిను.

**యేసు :** లేదు! మనిషి కేవలం రొట్టెతోనే జీవించడని దేవుని వాక్యం చెప్తుంది. నేను జీవించడానికి దేవుని వాక్యం కావాలి.

**శోధకుడు :** యేసు పాత్రధారిని కుర్చీమీద నిలువబెట్టి, క్రిందికి చూడు! ఇపుడు నీవు దేవాలయ శిఖరంపై ఉన్నావు. అక్కడి నుండి దూకు. దేవుడు వాగ్దానం చేసినట్టుగా నీకు ఏ గాయం తగలకుండా కాపాడుతాడు.

**యేసు :** లేదు! నేను దేవున్ని వాగ్దానం నెరవేర్చమని శోధించను. నేనాయనను సేవిస్తాను మరియు ఆయనకు లోబడి ఆయనేది చెప్పాడో అదే చేస్తాను. ఎందుకంటే దేవున్ని శోధించవద్దని దేవుని వాక్యం చెప్తుంది.

**శోధకుడు :** రాజులను చూపిస్తూ "ఆ రాజులను చూడు నీవు వారందరిని పరిపాలించగలవు కాని నీవు చేయవలసిందల్లా దేవున్ని మర్చిపోయి నన్ను సేవించడమే. అప్పుడు ప్రపంచంలో అందరికన్నా అత్యున్నత అధికారం గల చక్రవర్తివవుతావు.

**రాజులు :** వెళ్ళి సాతాను చుట్టు నిలబడి తలవంచి "మమ్మల్ని పాలించే వాడా మాకు అధికారమివ్వు" అనాలి.

**యేసు :** రాజులంతా వెళ్ళిపోయే దాకా ఆగి "వెళ్ళిపో సాతానా! కేవలం దేవున్ని మాత్రమే ఆరాధించాలని దేవుని వాక్యం సెలవిస్తుంది. ప్రజలు నన్ను మెచ్చి నన్ను వెంబడించాలని నేను మతాచారాలు పాటించను.

**శోధకుడు :** "నేను తిరిగి వస్తాను" అని చెప్పుచు వెడలిపోవును.

**దేవదూతలు :** వెళ్ళి యేసు చుట్టూ చేతులు వేసి "నీకు పరిచర్య చేయడానికి నీ తండ్రి మమ్మల్ని పంపించాడు"

**ప్రశ్నలు :** ఒకవేళ చిన్న పిల్లలు ఈ నాటికను పెద్దల కొరకు ప్రదర్శించినట్టయితే ఈ పాఠం ప్రారంభంలో ఇవ్వబడిన ప్రశ్నలను వారు పెద్దలనగవచ్చు.

**అభ్యాస క్రియ :** బైబిల్‌లోని పుస్తకాల పేర్లను కంఠస్థం చేయండి. వీలైతే ఒక పాటలా పాడండి.

ఒక వ్యక్తి దీపాన్ని ఎత్తిపట్టుకొని దారిని చూస్తూ నడుస్తున్నట్టు **పటం గీయండి.**

- పిల్లలు దానిని చూస్తూ గీయాలి. వీలైతే దారిలో ఎదురయ్యే ప్రమాదాలు కూడ గీయవచ్చు (కొండలు, తుఫానులు, అగ్ని, క్రూరజంతువులు మొదలైనవి)
- ఆరాధన సమయంలో తాము గీసిన పటాలను పెద్దలకు చూపించాలి. ఎన్ని శోధనలు ప్రమాదాలు ఎదురైనా మనం దేవుని మార్గంలో నడవగలమని వివరించాలి.

మనలను శోధన నుండి, దుష్టత్వం నుండి కాపాడేందుకు దేవుడు తన వాక్యాన్ని వెలుగిచ్చే దీపంగా ఎలా ఉపయోగిస్తాడో తెలిపే ఉదాహరణలు చర్చించాలి. బిడ్డలను ఉదాహరణలివ్వమని కోరాలి.

- చెడు నుండి వైదొలగడానికి మీకు సహాయం చేసిన వాక్యభాగమేదని **అడగండి.**

**కవిత లేదా పాట :** చాలా మంది కీర్తన 119:97, 103, 105, 111 మరియు 112 వచనాలను కంఠతా చెప్పాలి లేదా పాటలా పాడాలి.

యేసు మత్తయి 4:4లో మాట్లాడిన మాటలు ఉపయోగిస్తూ పెద్ద పిల్లలు ఒక కవితను గాని పాటనుగాని వ్రాయాలి.

**అందరూ కలిసి 2 తిమోతి 2:15 కంఠస్థం చేయాలి.**

**ప్రార్థన :** తండ్రీ, నీ మాటలే మాకు విలువైన సంపద, మా హృదయాలను, మనస్సులను శోధన నుండి, చెడు నుండి కాపాడడానికి ఆ మాట లను పరిశుద్ధాత్ముడు మా మనసులలో ముద్రించేలా చేయి. మాకు శోధనలిగినప్పుడు ఆ మాటలు మా హృదయాలలో పనిచేసేలా చేయి.




Copyright © 2003 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net